క్లుప్తంగా

శివ్వంపేట తైబజార్‌కు రూ.3. 42 లక్షలు



వేలంపాట నిర్వహిస్తున్న నిర్వాహకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలోని తైబజార్ నిర్వహణ కోసం సోమవారం గ్రామ పంచాయతీలో బహిరంగా వేలంపాట నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తహసీల్దార్ కమలాద్రి, ఎంపీఓ తిరుపతిరెడ్డి సమక్షంలో వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో ఐదుగురు వ్యక్తులు పాల్గొనగా, శివ్వంపేటకు చెందిన సురేష్ కూ.3 లక్షల 42 వేలకు దక్కించుకున్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి నెలాఖరు తైబజార్ నిర్వహణ ఉంటుందని కార్యదర్శి రమాదేవి తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎల్లంపల్లి గ్రామం గౌడ కాలనీలో నూతన సీసీ రోడ్డు పనులను సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ రూ.5లక్షల నిధులు మంజూరు చేయడంతో ఎల్లంపల్లి, పాగులంపల్లి గ్రామాల్లో సీసీరోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్, సాగర్, రాజేష్ గౌడ్, పాపయ్య, కిషోర్, శివశంకర్, సక్రు, శివ గౌడ్, సందీప్ గౌడ్ యాదయ్య, కిష్టయ్య, నారాయణ, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన బేడా బుడగజంగం కులస్తులు

నర్సాపూర్: బేడా బుడగ జంగం కులాన్ని ఎస్సీ -డీ గ్రూప్ నుంచి ఏ- గ్రూప్ లోకి మార్చడంపై ఆ కులసంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పార్కులోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బేడా బుడగ జంగాల హక్కుల దండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింలు, ఇతర నాయకులు పోచయ్య, రమేశ్, శ్రీను, రాజు తదితరులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మల్లేష్, పోచయ్య, సాలయ్య, సిద్దయ్య, దుర్గేష్, నగేష్, నరేష్, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొత్త వెంకటేశం

పాపన్నపేట(మెదక్): మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొత్త వెంకటేశం ఎన్నికయ్యారు. సోమవారం పాపన్నపేటలో ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్, కోశాధికారిగా గడ్డం రాజు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కొత్తపల్లి, పాపన్నపేట, చీకోడ్ సొసైటీ అధ్యక్షులు త్యార్ల రమేశ్, దత్తరాజు, మల్లేశం, పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు గజవాడ రాజేశ్వర్, నాయకులు అశోక్, రాజ్‌కుమార్, రవీందర్, శ్రీనివాస్, రాములు తదితరులు ఉన్నారు.

వైభవంగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠలో పాల్గొన్న నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు పండితులు ప్రత్యేక పూజలు చేశారు. దాతల సహాయంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు నేడు, రేపు ప్రతిష్ఠోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, బీఆర్ఎస్ నాయకులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు వారిని సన్మానించారు.

ఎండుతున్న వరి పంట



కంచన్‌పల్లిలో బీటలువారి ఎండుతున్న వరి పంట

మండలంలోని కంచన్‌పల్లి, పాంపల్లి గ్రామ శివారులోని పలువురు రైతుల వరిపంటకు నీరందక నేల బీటలు వారి ఎండుతోంది. బోరుబావిలో నీరు అడుగంటి పోవడంతో పలువురు రైతుల పంట పొలాలకు నీరందడం లేదు. కంచన్‌పల్లి గ్రామానికి మల్లేశం వరి పొలం నీరు సరిపోకపోవడంతో ఎండిపోతున్న పంట చేతికి వచ్చేది కష్టమేనని నష్టం తప్పదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. – కౌడిపల్లి(నర్సాపూర్)

మహిళలకు పవర్ స్ప్రేయర్‌ల అందజేత



కసాన్‌పల్లిలో మహిళా రైతులకు పవర్ స్ప్రేయర్‌లు అందిస్తున్న సెహగల్ ఫౌండేషన్ సభ్యులు

మండలంలోని కసాన్‌పల్లి గ్రామంలో సోమవారం మహిళా రైతులకు సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవర్ స్ప్రేయర్‌లను అందించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం లీడ్ వాణి మాట్లాడుతూ.. సకాలంలో పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే, ఎక్కువ దిగుబడి సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ అవినాష్, విజయ్, శ్రవణ్ పాల్గొన్నారు. – చేగుంట(తూప్రాన్)

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నర్సాపూర్ రూరల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగ ఆచార్యుడు పి. శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డిపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం యూనిట్ -1 విద్యార్థులు వారం రోజుల క్యాంపులో భాగంగా రెండో రోజు యోగ శిక్షణతో పాటు ఆయా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేశ్ కుమార్, శ్రీనివాస్, రమేశ్, రాము, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో ప్రభుత్వ కళాశాలలో యోగ శిక్షణలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

అడ్డుగా ఉన్నాయని చెట్ల నరికివేత

నార్సింగి జాతీయ రహదారిపై ఘటన

చిన్నశంకరంపేట(మెదక్): తమ వ్యాపారానికి అడ్డుగా ఉన్నాయని నార్సింగి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ యజమాని ఏపుగా పెరిగిన చెట్లను రాత్రికి రాత్రి నరికివేశారు. సోమవారం నార్సింగి జాతీయ రహదారికి అనుకోని మల్లన్న గుట్ట వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ యజమాని ఆ స్థలంలో మరో పెట్రోల్‌పంప్‌ను ఏర్పాటు చేశారు. దానిని ఆనుకోని దాబా నిర్మాణం మొదలు పెట్టారు. వ్యాపారానికి అడ్డుగా ఉన్నాయని జాతీయ రహదారిపై ఉన్న చెట్లను నరికివేశారు. గుట్టుచప్పుడు కాకుండ కలపను అక్కడి నుంచి తరలించి దారిని ఏర్పాటు చేశారు. సుమారు 30 పెద్ద చెట్లను నరికివేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే విషయంపై వల్లూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామనీలను ప్రశ్నించగా.. ఈ విషయం తమ దృష్టికి రాలేదని, మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



నార్సింగి జాతీయ రహదారిపై మల్లన్నగుట్ట వద్ద చెట్లను నరికివేసి ఏర్పాటు చేసిన రహదారి

ప్రమాదంలో గాయపడి.. నేటి నుంచి పరీక్షకు

చేగుంట(తూప్రాన్): బైకు ప్రమాదంలో కుడికాలు విరిగిపోయిన విద్యార్థి సోమవారం నుంచి పది పరీక్షలకు హాజరయ్యాడు. మండలంలోని బోనాల్ గ్రామానికి చెందిన ఆత్కూరి అరవింద్ పదోతరగతి చదువుతున్నాడు. ఈనెల 20న రోడ్డు ప్రమాదంలో బైక్ పైనుంచి పడిపోయిన అరవింద్ కుడికాలు విరిగింది. దీంతో 21 నుంచి ప్రారంభమైన పదోతరగతి పరీక్షలకు శుక్రవారం, శనివారం హాజరుకాలేదు. శస్త్ర చికిత్స చేయించిన కుటుంబీకులు వడియారంలోని పరీక్ష కేంద్రానికి అరవింద్‌ను కారులో తీసుకొచ్చి పరీక్షను రాయించారు. పరీక్షలు రాయకుంటే విద్యా సంవత్సరం నష్టపోవాల్సి వస్తుందని మిగతా పరీక్షలను రాయించేందుకు అరవింద్‌ను కారులో తీసుకొస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.



కాలు విరిగిన విద్యార్థిని పరీక్ష కేంద్రానికి తీసుకొచ్చిన అరవింద్ కుటుంబ సభ్యులు



నర్సాపూర్: పోలీసుల అదుపులో ఉన్న పలు మండలాల ఆశావర్కర్లు

ఆశావర్కర్ల అరెస్టులు సరికాదు

జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సోమవారం ఆశవర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న చలో కమిషనరేట్‌కి వెళ్తున్న ఆశావర్కర్లను అక్రమ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆశావర్కర్ల అరెస్టులు సరికాదని ఖండించారు. వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే వారికి రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆశావర్కర్లతో ఎస్ఐ నర్సింలు



చిన్నశంకరంపేట(మెదక్): పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఆశావర్కర్లు

మున్సిపాలిటీలో వేలం పూర్తి

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో తైబజార్, పశువుల సంత చీటీల నిర్వహణను వేలం వేసినట్లు కమిషనర్ రామకృష్ణరావు చెప్పారు. తైబజార్‌ను సందీప్ రూ.30 లక్షల పది వేలు దక్కించుకున్నారని ఆయన చెప్పారు. కాగా పశువుల సంత చీటీల నిర్వహణను శ్రీకాంత్ రూ.మూడు లక్షల 50వేలకు దక్కించుకున్నాడని కమిషనర్ వివరించారు.

బాధితుడికి న్యాయం చేయాలి

విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యుడు శశిధర్ రెడ్డి

పాపన్నపేట(మెదక్): పొలం పనులు చేసుకుంటూ విద్యుత్ షాక్‌తో మరణించిన బట్టి బాలయ్య కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రం పాపన్నపేటకు చెందిన బట్టి బాలయ్య పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయ పనులు చేస్తుండగా కరెంట్ షాక్‌తో మరణించారని చెప్పారు. ఎస్ఈ, డీఈ, ఏడీ, ఏఈలు స్పందించి బాలయ్య కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని కోరారు.

తైబజారు వేలం వాయిదా

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన తైబజార్ వేలం వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తైబజార్ వేలం కోసం ఎవరు కూడా దరఖాస్తు చేసుకోలేదని, అందుకే వాయిదా వేశామన్నారు. మళ్లీ తిరిగి తైబజార్ వేస్తామని, వేసే ముందు సమాచారం అందస్తామన్నారు.

బీసీ ఉద్యోగుల సంఘం కమిటీ ఏర్పాటు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

నర్సాపూర్: నర్సాపూర్ డివిజన్ ప్రభుత్వ బీసీ ఉద్యోగుల సంఘం కమిటీని సోమవారం ఎన్నుకున్నామని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ తెలిపారు. డివిజన్ అధ్యక్షుడిగా శేషాచారి, కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా కొండల్, ఉపాధ్యక్షులుగా రవి, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సంతోష్, వెంకటకృష్ణ, భవాని ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా పండరి, మహేందర్, నరేష్, సలహాదారుడిగా శ్రీనివాస్‌లను ఎన్నుకున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం క్యాలెండర్‌ను నూతన కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

కౌడిపల్లి(నర్సాపూర్): ఉపాధిహామీలో గిట్టుబాటు కూలీకోసం టీఏలు చెప్పిన కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలు మండల కేంద్రంలో పల్లెచెరువులో పూడిక మట్టితీత పనులు చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు కూలీ రావాలంటే కచ్చితంగా అధికారులు చెప్పిన ప్రకారం పనులు చేయాలని చెప్పారు. కూలీలు పనుల కోసం దరఖాస్తు చేసుకుంటే అందరికి పనులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, టీఏ హర్ష, కారోబార్ ఎల్లం, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

వెంకటస్వామి సేవలు మరువలేనివి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



అపారి వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నర్సాపూర్ రూరల్: ఏపీ యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి సేవలు మరువలేనివి అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో ఏపీ యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అపారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వెంకటస్వామి విద్యా రంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 18 ఏళ్ల పాటు నిరంతరంగా పోరాడినట్లు తెలిపారు. ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఉపాధ్యాయుడు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్ వెంకటస్వామి జిల్లా కార్యదర్శులు నాగులు మీరా, కనకరాజు, కన్వీనర్ రమేశ్‌రాజు, మండల కార్యదర్శి గంగాధర్ రావు, అప్పలనాయుడు రాములు, మండల కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటికోసం రైతుల తిప్పలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): అడుగంటిన భూగర్భ జలాలతో పంట చేతికి వచ్చే సమయానికి, సాగు నీరందకపోవడంతో రైతులు సాగు నీటికోసం భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. మండల పరిధిలోని చండూర్ గ్రామ శివారులోని ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు మరమ్మతు చేసి వినియోగంలోని తీసుకొస్తే సుమారు 800 ఎకరాలకు సాగు నీరు అందడంతో పాటు, చుట్టూ పక్కల చెరువులు, కుంటలు నిండి భూగర్భజలాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయాన్ని నీటి పారుదలశాఖ అధికారులు తెలియజేయడంతో వారు స్పందించి, ఎత్తిపోతల మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. కాగా గ్రామంలో నుంచి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు వెళ్లే దారి పూర్తిగా శిథిలం కావడంతో, ప్రాజెక్ట్ వరకు వెళ్లేందుకు, మరమ్మతులకు అంతరాయం కలిగింది. దీంతో గ్రామ రైతులు ఐకమత్యంగా మరో ప్రయత్నంగా తమవంతు సహాయం అందించి, ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు వెళ్లేందుకు మట్టి రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే రోడ్డు పూర్తి చేసి, మరమ్మతులకు పూర్తి సహకారం అందిస్తామని చండూర్ రైతులు అన్నారు.



చండూర్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ వెళ్లేందుకు మట్టి రోడ్డు వేసిన రైతులు

పద్మశాలీలు అన్ని రంగాల్లో ఎదగాలి

జిల్లా సంఘం అధ్యక్షుడు జయరాములు



కాగజ్ మద్దూర్ పద్మశాలి నూతన కమిటీతో జిల్లా అధ్యక్షుడు జయరాములు తదితరులు

నర్సాపూర్ రూరల్: పద్మశాలీలు అన్ని రంగాల్లో ఎదగాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాములు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కాగజ్ మద్దూర్ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం కాగజ్ మద్దూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొట్టిముక్కుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా సురేష్, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, సహాయ, ప్రచార కార్యదర్శిలుగా రుక్మిణి, కోశాధికారిగా గడ్డమీద కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా సత్యనారాయణలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెంటేష్, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కొనసాగుతున్న రిలే దీక్షలు



నర్సాపూర్: ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంప్‌యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 34వ రోజుకు చేరాయి. సోమవారం జేఏసీ నాయకులు రాజేందర్‌తో పాటు మేస్త్రీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంప్‌యార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

◆ వివాదంలో మద్దతుగా నిలవలేదని దాడి

చిన్నశంకరంపేట(మెదక్): కుమ్మరి కులస్తులకు ఉన్న గ్రామ వతను పంచాయితీ ముదిరి ఒకరిపై దాడిచేసిన సంఘటన మండలంలోని ఖాజాపూర్ మధిర గ్రామం కుమ్మరిపల్లిలో చోటు చేసుకుంది. కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాజు అదే గ్రామానికి చెందిన కుమ్మరి శ్యామయ్యపై దాడి చేశాడు. ఖాజాపూర్ గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ పండుగ వతను విషయంలో తలెత్తిన వివాదంలో తనకు మద్దతుగా నిలవలేదని ఆగ్రహంలో పొలం వద్ద ఉన్న కుమ్మరి శ్యామయ్యపై రాజు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడని కుటుంబ సభ్యులు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

◆ పెద్దశంకరంపేటలో తైబజార్ వేలం



పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ తైబజార్ వేలంను డీఎల్‌పీఓ సురేశ్‌బాబు సమక్షంలో సోమవారం నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీలో నిర్వహించిన వేలం పాటలో మండల కేంద్రానికి చెందిన పోచయ్య రూ.9 లక్షల 20 వేలకు దక్కించుకున్నాడు. డీఎల్‌పీఓ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఈ నిధులను వినియోగించాలని గ్రామకార్యదర్శి వెంకటరాములుకు సూచించారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలన్నారు. వీధులు, మురుగుకాల్వలు శుభ్రంగా ఉంచాలని, తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

◆ భక్తిశ్రద్ధలతో మల్లికార్జునస్వామి జాతర



శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని కొంతన్‌పల్లిలో మల్లికార్జున జాతర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు కల్యాణోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, నాయకులు కరుణాకర్‌రెడ్డి, లక్ష్మీకాంతారావు, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

◆ ఒకే దేశం.. ఒకే ఎన్నికపై విస్తృత ప్రచారం



వెల్దుర్తి(తూప్రాన్): కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు రూపొందించిన బిల్లుతో దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు. ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుందన్నారు. కార్యకర్తలు ఈ బిల్లు ప్రాముఖ్యతను పోలింగ్ బూత్‌ల వారీగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వేణు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నవీన్‌యాదవ్, బాబు, రమేశ్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

◆ నర్సరీలతో మహిళలకు స్వయం ఉపాధి

దుబ్బాక: స్వయం సహాయక మహిళా సంఘాల బలోపేతం కోసం నర్సరీల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించారని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. చెల్లాపూర్ 2, 3వ వార్డులలో మహిళా సంఘాలు నిర్వహిస్తున్న నర్సరీలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెల్లాపూర్, ధర్మాజీపేట, మల్లాయపల్లి వార్డులలో ఐదు నర్సరీల్లో వార్డుకు 5 వేల మొక్కల చొప్పున 25 వేల మొక్కలు పెంచేందుకు మహిళ సంఘాలతో నర్సరీలు ఏర్పాటు చేయించారన్నారు. ఈ నర్సరీల్లో పెంచే మొక్కలను రూ.10 చొప్పున తామే కొనుగోలు చేసి వచ్చే వానాకాలంలో మున్సిపాల్టీలో నాటుతామని, ప్రజలకు కూడా పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. అనంతరం రెండో వార్డులో మిషన్ భగీరథ నీటిసరఫరాపై ఆరా తీశారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ బుస్స ప్రవీణ్, మెప్మా సీఓ రేణుక, ఆర్పీలు ఉన్నారు.